తేదీ: డిసెంబరు 05, 2013

# రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు ఫేస్ బుక్ లో వ్రాసిన అంశం

ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పర్వం పూర్తయింది. ఫలితాలకోసం ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల తరువాత సేకరించిన అంచనాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ దాదాపు అన్నే చోట్లా దెబ్బతింటుంది అని చెప్పారు. అటువంటి అంచనాలు ఫలితాల దిశను మాత్రమే తెలుపగలవు. ఆ లెక్కల్లో కొంతవరకు తప్పుపోయే అవకాశం ఉన్నది. ఎన్ని తప్పిదాలు ఉన్నప్పటికీ అటువంటి అంచనాలు దిశ నిర్ధారణ చేయగలవు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నీరుగారినట్టున్నది. ఎన్నికల చివరి ఘట్టంలో, కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ అసెంబ్లీ ఎనికల ప్రచారాన్ని విడనాడారు. శ్రీమతి షీలా దీక్షిత్ నిజానికి ఒంటరి పోరాతం సాగించారు. నిన్న, ఎన్నికల సమయంలో సేకరించిన అంచనాలను గురించిన చర్చాల్లో కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులు పాల్గొనలేదు.  అంచనాల విషయంలోనే కాంగ్రెస్ పార్టీ ఇంత నీరుగారితే, ఇక ఫలితాలు వచ్చేప్పుడు వారి పరిస్తితి ఎలా ఉంటుంది అని ఆలోచిస్తున్నాను.

రాజకీయాల కేలండరులో చివరి రోజు అనే మాటే లేదు. రోజులు అలా గడుస్తూనే ఉంటాయి. పూర్తిగా ప్రయత్నించడమే మానేస్తే తప్ప ఓటమి అనేది లేదు. కాంగ్రెస్ ప్రయత్నించడమే మానేసింది. ఈ పరిస్తితి ఢిల్లీ ఎన్నికలలో కనబడింది, కేంద్ర పార్టీ నాయకత్వం దీనిని పూర్తిగా విస్మరించింది. ఆర్థిక రంగంలో కేంద్ర ప్రభుత్వం సృష్టించిన గందరగోళం, పెద్ద కుమ్మకోణాల ఆరోపణలు, విధాన అనిర్ణయం, ఉత్తేజపరచని నాయకత్వం కాంగ్రెస్ కార్యకర్తలను పీడిస్తున్నది. ఈ నిజ వాతావరణానికి పార్టీ స్పందిస్తే తప్ప, దానికి సరైన జవాబులు దొరకవు. వంశ పారంపర్యంగా వచ్చే జనాకర్షణ రాజకీయాలలో దీర్ఘకాలిక ఫలితాలనివ్వదు. రాజకీయ పార్టీలు మూకుమ్మడిగా ఒక కుటుంబం చుట్టూ చేరితే వారందరూ కలిసి ఆ కుటుంబం యొక్క శక్తికి సమానం. అది కుటుంబ పార్టీగా పరిణమిస్తుంది. ఒకవేళ కుటుంబం ఫలితాలనివ్వడంలో విఫలమయితే, దానిని పార్టీ విఫలతగా గుర్తిస్తారు.

డిసెంబరు  8,  2013 నాడు ఎన్నికల ఫలితాలు వెలువడే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎలా స్పందిస్తుందో చూడడానికి నేను వేచిఉన్నాను. ఆ పార్టీని సామీపంనుంది వీక్షించిన తరువాత, వారు సరైన ప్రశ్నలను వేసుకొంటారనే నమ్మకం నాకు లేదు. సరైన ప్రశ్నలు వేసుకొంటే తప్ప వారికి సరైన సమాధానాలు దొరకవు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనా సరళిని తెలిసిన వాడిగా, “ఒక కుటుంబం విఫలమయితే, మరో కుటుంబాన్ని ప్రయత్నిద్దాం”, అనేదే వారి పరిష్కారం అని వారు భావిస్తే, దానిలో ఆశ్చర్యమేమీ లేదు.

***